RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

శుక్రవారం 07 నవంబర్ 2025

quicktodaynews.com



## సంగం, భీమలింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తేవాలి

**బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధు**



**చౌటుప్పల్ నవంబర్ 06(క్విక్ టుడే న్యూస్)**

యాదాద్రి భువనగిరి జిల్లా సంఘం గ్రామంలో ఉన్నటువంటి గౌరీ సమేత శ్రీ భీమ లింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రాన్ని ప్రభుత్వం వెంటనే దేవాదాయ ధర్మ శాఖ పరిధిలోకి తీసుకురావాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధు పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. సైన్యం గ్రామంలో ఉన్నటువంటి త్రివేణి సంగమ భీమ లింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రం చాలా ప్రసిద్ధి చెందిందని వందల సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్న పుణ్యక్షేత్రం అని ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి కి చాలా పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుండి వేల మంది భక్తులు వచ్చి భీమలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకుంటారని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఈ భీమ లింగేశ్వర స్వామిని పుణ్యక్షేత్రానికి వచ్చి దర్శనం చేసుకొని ఈ యొక్క పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేస్తానని నిధులు కేటాయిస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్తీక పౌర్ణమికి భక్తులు తాకిడి ఎక్కువ ఉంటుందని సంఘం గ్రామ ప్రజలందరూ కలిసి కొన్ని చెందాలు వేసుకొని తాత్కాలికంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఎంతో మహిమలు కలిగిన భక్తుల కోరికలు తీర్చే ఈ భీమలింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి శాశ్వతంగా ఉండేటట్లు మౌలిక సదుపాయాలు కల్పించి పుణ్యక్షేత్రాలు అభివృద్ధికి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఇంతటి ప్రసిద్ధి కలిగిన పుణ్యక్షేత్రాన్ని వెంటనే ప్రభుత్వం గుర్తించి నిత్యం ఇక్కడ పూజలు జరిగేటట్టు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా దర్శించుకునే విధంగా అభివృద్ధి జరిగే విధంగా చర్యలు తీసుకొని వెంటనే దేవాదాయ ధర్మ దాయ శాఖ పరిధిలోకి తీసుకువచ్చి ఈ యొక్క మహిమాన్వితమైన పుణ్యక్షేత్రాన్ని మరింత ప్రాచుర్యలకి తేవాలని తెలిపారు. ముఖ్యమంత్రి ఈ యొక్క పుణ్యక్షేత్ర అభివృద్ధికి ఇస్తానని నిధుల కోసం గ్రామ ప్రజలందరికీ కలిసి భీమలింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకొని అందరూ కలిసి స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి ని కలసి ఈ యొక్క పుణ్యక్షేత్రం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## నేడు "వందేమాతరం"

# సామూహిక గీతాలాపన..

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..**



**వికారాబాద్ నవంబర్ 6 క్విక్ టుడే న్యూస్)**

మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7న (శుక్రవారం) రాష్ట్ర వ్యాప్తంగా ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఇందులో భాగంగానే వికారాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉదయం 10.00 గంటలకు వందేమాతరం సామూహిక గీతాలాపన ఉంటుందని అన్నారు. కలెక్టరేట్ సహా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని విధిగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో కూడా ఆలపించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో హస్తం

# గుర్తుకు ఓటేద్దాం. నవీన్ యాదవ్ గెలిపిద్దాం

**మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళీనాయక్ .**

**జూబ్లీహిల్స్ ప్రచారంలో దూసుకోపోతున్న ఎమ్మెల్యే మురళీనాయక్ సైన్యం.**

**నవీన్ యాదవ్ గెలుపుకై ఇంటింటా ప్రచారం నిర్వహించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్.**








**మహబూబాబాద్ నవంబర్ 6 (క్విక్ టుడే న్యూస్)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకై మహబూబాబాద్ శాసన సభ్యులు భూక్య మురళీ నాయక్ , జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరాబండ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ కు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు స్థానికంగా ఉన్న ప్రభావవంతమైన పెద్దలు, వృద్ధులు, ప్రముఖ సమాజ నాయకులను కలుసి నవీన్ యాదవ్ ని గెలిపించేందుకు తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ కోరారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన నాయకులు తో కలిసి ఎమ్మెల్యే మురళీనాయక్ డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం అలాగే పేద ప్రజల కోసం పనిచేస్తోందని జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి లో దూసుకుపోవాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ప్రజల ఆకాంక్షల దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు.ప్రజలు కూడా ఉత్సాహంగా స్పందించి నవీన్ యాదవ్ కి తమ మద్దతు ప్రకటించారు.బోరాబండ ప్రాంతంలో ఈ ప్రచారం ఉత్సాహభరితంగా సాగి, కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్ నింపింది. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు..

# బోల్తా కొడుతున్న వరి ధాన్యం లోడ్ ట్రాక్టర్లు





**చిగురుమామిడి, నవంబర్ 5(క్విక్ టుడే న్యూస్)**

తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో ఎక్కడ చూసినా రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయింది.గ్రామాల్లో రైతులు పండించిన వరి పంటను ఆయా గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలిస్తున్న తరుణంలో ట్రాక్టర్ల డ్రైవర్లు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఎక్కడ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో బిక్కుబిక్కుమంటూ ట్రాక్టర్ల డ్రైవర్లు మిల్లులకు వరి ధాన్యాన్ని తరలిస్తున్నారు.ఇటీవల మండలంలోని రేకొండ గ్రామంలో ని మత్తడి వద్ద వరి ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా కొట్టింది.ఈ ఘటనలో ప్రమాదవశాత్తు అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.చిన్న మూల్కనూర్ గ్రామంలో వరి ధాన్యం లోడ్ చేసుకొని రోడ్ ఎక్కుతుండగా ట్రాక్టర్ డబ్బా ధాన్యం బస్తాలతో సహా బోల్తా కొట్టింది.రోడ్డుపై ఎవరు లేకపోవడంతో ఇక్కడ కూడా ప్రాణాపాయం తప్పిందని చెప్పవచ్చు.ఓగులాపూర్ గ్రామం నుండి వరి ధాన్యం లోడు వేసుకొని వస్తున్న ట్రాక్టర్ గాగిరెడ్డిపల్లె సంగోజుపేట చెరువు మత్తడి వద్ద కుప్పకూలింది.ఇలాంటి సంఘటనలతో ట్రాక్టర్ డ్రైవర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు.వరుస వర్షాలతో రోడ్లు దెబ్బతిని అక్కడక్కడ ట్రాక్టర్లు దిగబడడంతో పాటు, బోల్తా కొడుతున్నాయి.వరి ధాన్యం లోడుతో వెళ్లే ట్రాక్టర్ డ్రైవర్లు జాగ్రత్తగా వెళ్లాలని, వాహనాల రద్దీతో రోడ్డు దిగేముందు,కొనుగోలు సెంటర్ల వద్ద నుండి రోడ్లు ఎక్కే సమయంలో నిర్లక్ష్యం వహించకుండా చాలా జాగ్రత్తగా మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని ప్రజలు కోరుతున్నారు.చిగురుమామిడి మండలం నుండి దాదాపు 25కిలోమీటర్ల దూరంలో మిల్లులను అలాట్మెంట్ చేయడంతో ప్రధాన రహదారులపై భద్రంగా వెళ్లి రావాలని రైతులు కోరుతున్నారు.ఇటీవల రేణికుంట సమీపంలో ఆర్టీసీ బస్సు వరి ధాన్యం లోడుతో వెళ్తున్న టాక్టర్ ను ఢీ కొట్టిన ఘటన తెలిసిందే. చిన్న చిన్న నిర్లక్ష్యాలతో ప్రమాదాలకు కారణం కాకూడదని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

# మధ్యాహ్న భోజనం వంట ధరల పెంపు

**కామారెడ్డి జిల్లా నవంబర్ 6 క్విక్ టుడే న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలల్లో పీఎం పోషణ్ (మధ్యాహ్న భోజనం) వంట ధరలను పెంచుతూ రాష్ట్ర విద్యాశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర విద్యాశాఖ ధరలను పెంచుతూ 2024 నవంబరు 27న ఆదేశాలు జారీ చేయగా.. రాష్ట్ర విద్యాశాఖ దాదాపు ఏడాది తర్వాత ఉత్తర్వులు ఇచ్చింది. ఒక్కో విద్యార్థికయ్యే ఖర్చులో కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరిస్తాయి. భోజనం వండి పెట్టేందుకు ప్రభుత్వాలే వంట ఏజెన్సీ మహిళలకు బియ్యం అందజేస్తాయి. పప్పు, కూరగాయలు, నూనె తదితర వస్తువులను వంట ఏజెన్సీ మహిళలు సమకూర్చుకుంటారు. అందుకయ్యే ఖర్చు నిమిత్తం వారికి చెల్లించే ధరను ఇప్పుడు పెంచారు. 2024 డిసెంబరు 1వ తేదీ నుంచి ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. వంట ఏజెన్సీ మహిళలకు కొత్త ధరల ప్రకారం బకాయిలు చెల్లించాల్సి ఉంటుంది.

వంట ఏజెన్సీ మహిళలు 1-5 తరగతుల పిల్లలకు మధ్యాహ్న భోజనం వండి పెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కో విద్యార్థి కోసం రూ.5.45 చెల్లిస్తున్నాయి. ఇప్పుడు దాన్ని రూ.6.19కి పెంచారు. 6-8 తరగతులవారికి రూ.8.17 చెల్లిస్తుండగా.. దాన్ని రూ.9.29కి పెంచారు. రాష్ట్ర ప్రభుత్వాలు 9, 10 తరగతులకు సొంత నిధులను వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేస్తున్నాయి.

